క్లుప్తంగా

'కల్యాణలక్ష్మి' పేదలకు వరం



చెక్కులను అందజేస్తున్న రజిత

హుస్నాబాద్/మద్దూరు(హుస్నాబాద్/మర్కుక్(గజ్వేల్): రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కల్యాణలక్ష్మి పథకం పెళ్లి కాని ఆడపడుచులకు ఓ వరం లాంటిదని మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో 24 మంది లబ్ధిదారులకు శుక్రవారం కల్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్, వైస్ చైర్‌పర్సన్ అనిత, కౌన్సిలర్లు నళినీదేవి, రమాదేవి, స్వర్ణలత, భాగ్యరెడ్డి, లావణ్య, పద్మ, వేణు యాదవ్, శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్, రాజు, కల్పన, సరోజన, రత్నమాల, వల్లపు రాజు, రమేశ్, హరీశ్, సుప్రజల పాల్గొన్నారు. మద్దూరు, దూళ్మిట్ట మండలాల్లో పలువురికి మంజూరైన రూ.2లక్షల సీయం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నాగపూరి కిరణ్‌కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీయం రిలీఫ్ ఫండ్ పేదల ఆరోగ్యానికి భరోసా కల్పిస్తుందన్నారు. ఆయన వెంట మల్లేశం తదితరులు పాల్గొన్నారు. అలాగే మర్కుక్ మండలంలోని శివారు వెంకటాపూర్ గ్రామానికి చెందిన బాలమణికి మంజూరైన రూ.34,500 చెక్కుకును మాజీ ఎంపీపీ పాండుగౌడ్, మాజీ జెడ్పీటీసీ మంగమ్మ బాధిత కుటుంబానికి అందజేశారు. వారి వెంట బీఆర్ఎస్ నాయకులు కనకయ్య, మెట్టయ్య, మల్లేశం, కనకరాజు, యాదయ్య, పోశయ్య తదితరులు ఉన్నారు.

చైర్మన్ పదవి గర్వకారణం



లింగమూర్తిని సన్మానిస్తున్న నాయకులు

హుస్నాబాద్: జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా నియామకమైన కేడం లింగమూర్తిని పోచమ్మవాడ మాల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చైర్మన్ పదవి పొందడం గర్వకారణంగా ఉందన్నారు. పోచమ్మవాడ మాల సంఘానికి అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆ సంఘం ప్రతినిధులు లక్ష్మయ్య, కృష్ణస్వామి, కిషోర్, శ్రీనివాస్, శ్రీనివాస్, ఆగయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

సదుపాయాలు కల్పించాలని వినతి

అక్కన్నపేట(హుస్నాబాద్): మండల వనరుల కేంద్రం(ఎంఆర్సీ)లో ఫర్నిచర్‌తో పాటు ఇతర సదుపాయాలు కల్పించాలని కోరుతూ శుక్రవారం ఎంఈఓ గుగులోతు రంగనాయక్ ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి విన్నవించినట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దీంతో ఎమ్మెల్సీ రూ.5లక్షలు ఇచ్చేందుకు హామీ ఇచ్చారని రంగనాయక్ తెలిపారు. ప్రసుత్తం ఎంఆర్సీ భవనంలో సరైన సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నామన్నారు.

ఉపాధి హామీ పనులపై సమీక్ష



మాట్లాడుతున్న జయదేవ్ ఆర్య

మద్దూరు(హుస్నాబాద్): మండలంలోని రేబర్తి గ్రామాన్ని డీఆర్‌డీఓ జయదేవ్‌ఆర్య శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పనులు, మహిళా సంఘాల పని తీరుపై సమీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో భాగంగా 2025–26 సంవత్సరంలో గ్రామాల్లో చేపట్టే పనులను గుర్తించాలన్నారు. కూలీలకు వంద రోజుల పాటు ఉపాధి కల్పించాలని ఈజీఎస్ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా మహిళా సంఘాలను బలోపేతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీడీ శివాజీ, ఈసీ పరశురాములు, పంచాయతీ కార్యదర్శి మాధవ్ జాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సాయిబాబా పుణ్యతిథి మహోత్సవం

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): సాయిబాబా 106వ పుణ్యతిథి మహోత్సవాన్ని శనివారం నిర్వహించనున్నట్లు షిర్డి సాయిబాబా సేవాసంస్థాన్ ట్రస్ట్ చైర్మన్ కొండ కృష్ణమూర్తి, అధ్యక్షుడు గందే శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని షిర్డిసాయిబాబా ఆలయంలో శనివారం ఉదయం కాకడ హారతి, క్షీరాభిషేకం అనంతరం సమాధి అలంకరణ లాంటి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.



ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): మహిషాసుర మర్దినిగా జగన్మాత



కొండపాక(గజ్వేల్): మహిషాసుర మర్దినిగా దుర్గాదేవి



మర్కుక్(గజ్వేల్): గంగాపూర్‌లో ప్రత్యేక అలంకరణలో అమ్మవారు



దుబ్బాక: దుర్గామాత పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి తదితరులు



చేర్యాల(సిద్దిపేట): కుంకుమ పూజల్లో మహిళలు



సిద్దిపేటలో మండపంలో పూజలు చేస్తున్న యువకులు



తొగుట(దుబ్బాక): అమ్మవారి సన్నిధిలో శ్రీనివాస్‌రెడ్డి

మహిషాసుర మర్దిని..

దుర్గామాత నవరాత్రోత్సవాలు జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాలలోని ఆలయాలు, మండపాలలోను ఘనంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం దుర్గాదేవి మహిషాసుర మర్దినిగా దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన కుంకుమార్చనలు, ప్రత్యేక పూజల్లో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. అనంతరం అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి అన్నదానం చేపట్టారు.



బెజ్జంకి(సిద్దిపేట): కుంకుమ పూజలో పాల్గొన్న మహిళలు



కొమురవెల్లి(సిద్దిపేట): మల్లన్న ఆలయంలో హోమం



హుస్నాబాద్‌రూరల్: రాములపల్లిలో..



హుస్నాబాద్: పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే దంపతులు



నంగునూరు(సిద్దిపేట): సామూహిక కుంకుమార్చనలో మహిళలు

అ'పూర్వ'కలయిక



బెజ్జంకి(సిద్దిపేట): గుండారం ప్రభుత్వ పాఠశాలలో..

అక్కన్నపేట(హుస్నాబాద్)/బెజ్జంకి(సిద్దిపేట) : మండల పరిధిలోని కట్కూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1996–97లో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 27 సంవత్సరాల తరువాత వారంతా పాఠశాలలో శుక్రవారం కలుసుకుని సందడి చేశారు. ఆనాటి గురువులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గుగులోతు శంకర్‌నాయక్, పంజా సదయ్య, నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. బెజ్జంకి మండలంలోని గుండారం ప్రభుత్వ పాఠశాలలో 1989–90 సంవత్సరం ఏడో తరగతి చదువుకున్న విద్యార్థులు కలుసుకుని సందడి చేశారు. అప్పటి తమ ఉపాధ్యాయులు ప్రభాకర్, పద్మాకర్, రాజగోపాల్‌చారి, రామకృష్ణారెడ్డిని సన్మానించారు.



అక్కన్నపేట(హుస్నాబాద్): పాఠశాలలో కలుసుకున్న పూర్వ విద్యార్థులు

సౌత్ ఆఫ్రికా బతుకమ్మ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే



బతుకమ్మ వేడుకలలో రసమయి బాలకిషన్

బెజ్జంకి(సిద్దిపేట): సౌత్ ఆఫ్రికాలోని జోనస్‌బర్గ్‌లో టాసా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బతుకమ్మ, దసరా వేడుకలలో గురువారం రాత్రి సాంస్కృతిక సారథి మాజీ చైర్మన్, మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పాల్గొని తన ఆటపాటలతో అక్కడి తెలుగు వారిని ఉత్తేజపరిచారు. టాసా ఆహ్వానం మేరకు ఆయన ఇటీవల అక్కడి వెళ్లారు.



సిద్దిపేట: లక్ష్మీదేవిపల్లిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

యువత క్రీడల్లో రాణించాలి: సీఐ

మర్కుక్(గజ్వేల్)/తొగుట(దుబ్బాక): యువత క్రీడల్లో రాణించాలని గజ్వేల్ రూరల్ సీఐ మహేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని ఎర్రవల్లిలో మర్కూక్ పోలీస్‌స్టేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల యువకులు జాతీయ స్థాయిలో రాణించాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ దామోదర్, జగదేవ్‌పూర్ ఎస్ఐ చంద్రమోహన్, గ్రామస్తులు బాల్‌రాజు, కృష్ణ, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. యువత అన్నిరంగాల్లో రాణించినప్పుడే సమాజంలో మంచి మార్పు వస్తుందని మిరుదొడ్డి ఎస్ఐ పరశురాములు అన్నారు. గుడికందుల గ్రామంలో బతుకమ్మ, దసరా పండుగ సందర్భంగా మాజీ సర్పంచ్ శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ పోటీలను శుక్రవారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా నేత విభీషణ్‌రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్లు నరేశ్, మధు, యువజన నాయకులు చంద్రారెడ్డి, మహేందర్‌రెడ్డి, నవీన్ రెడ్డి, అనిల్, సాగర్‌రెడ్డి పాల్గొన్నారు.

విజేతలకు నగదు బహుమతి

నంగునూరు(సిద్దిపేట): గ్రామస్థాయి పోటీల్లో రాణించిన క్రీడాకారులకు శిక్షణ ఇచ్చి వారిలో ఉన్న ప్రతిభను వెలికితీయాలని మాజీ ఎంపీటీసీ బెదురు తిరుపతి సూచించారు. సిద్దన్నపేటలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న వాలీబాల్ పోటీల్లో విజేతలకు ప్రథమ బహుమతి రూ.2వేలు, ద్వితీయ బహుమతి కింద రూ.వెయ్యి అందజేశారు. కార్యక్రమంలో సాయి, రిత్విక్, అజయ్, సురేశ్, సాయి, రాకేశ్, అరవింద్, రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి రూ.లక్ష విరాళం



విరాళం అందజేస్తున్న సత్యనారాయణ

మద్దూరు(హుస్నాబాద్): మండలంలోని నర్సయపల్లిలో సీతారామశత రుద్రేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి కోసం ఆలయ చైర్మన్, మాజీ ఉపసర్పంచ్ శనిగరం సత్యనారాయణ రూ.1,01,116ల విరాళాన్ని అర్చకుడు మల్లావజ్జుల చంద్రశేఖర్ శర్మకు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయనను గ్రామస్తులు అభినందించారు.

స్వయం సేవకుల పథ సంచలన్

దుబ్బాక: రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శత జయంతి ఉత్సవాల సందర్భంగా శుక్రవారం వందలాది మంది కరసేవకులు ప్రధాన వీధుల గుండా పథ సంచలన్ నిర్వహించారు.

మర్యాదపూర్వకంగా కలిసిన ఏజీపీ

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): జిల్లా కోర్టులో అడిషనల్ గవర్నమెంట్ ప్లీడర్‌గా నియమితులైన రఫియొద్దీన్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి హరికృష్ణను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనను హరికృష్ణ ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

క్రీడాకారుడికి 'ఆపన్నహస్తం'



ఆర్థిక సాయం అందజేస్తున్న ఆపన్నహస్త మిత్ర బృందం

గజ్వేల్‌రూరల్: యువత క్రీడల్లో రాణించి ఈ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆపన్నహస్త మిత్ర బృందం సభ్యులు పిలుపునిచ్చారు. పట్టణానికి చెందిన క్రికెట్ క్రీడాకారుడు శంభు ప్రశాంత్ ఈనెల 14న రాజస్థాన్‌లో జరగబోయే జాతీయస్థాయి పోటీలకు వెళ్లేందుకు శుక్రవారం వారు రూ.20 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయ స్థాయి క్రికెట్ పోటీలకు 15మంది ఎంపిక కాగా వారిలో గజ్వేల్ పాతబస్తీకి చెందిన ప్రశాంత్ ఉండడం గర్వకారణం అన్నారు. బాల్‌చంద్రం, శ్రీనివాస్, శ్యామ్, స్వామి, రాంబాబు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ పరామర్శ



పరామర్శిస్తున్న వెంకటయ్య

తొగుట(దుబ్బాక): మండల పరిధిలోని జప్తి లింగారెడ్డిపల్లిలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మాజీ సర్పంచ్, మాజీ సొసైటీ చైర్మన్ యెన్నం మల్లారెడ్డి కుటుంబ సభ్యులను రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య శుక్రవారం పరామర్శించారు. అనంతరం ఇదే గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన జూపల్లి సత్తయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట నాయకులు రాంరెడ్డి, మల్లారెడ్డి, జానారెడ్డి, గోవిందరెడ్డి, బాలేష్, యాదవరెడ్డి, పులిందర్‌రెడ్డి, స్వామి గౌడ్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆట బొమ్మల అందజేత

మిరుదొడ్డి(దుబ్బాక): అక్బర్‌పేట–భూంపల్లి మండల కేంద్రంలోని నాలుగు అంగన్‌వాడీ కేంద్రాలకు అదే గ్రామానికి చెందిన బొమ్మెర సురేశ్ శుక్రవారం ఆట బొమ్మలను అందజేశారు. ఆయన మాట్లాడుతూ చిన్నారుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి ఈ బొమ్మలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, సన్నిత్, ప్రశాంత్, నవీన్ పాల్గొన్నారు.